06ATP09_06ATP09.qxd 09-01-2024 PM 11:34 Page 1



# అంగన్‌వాడీల జైల్‌భరో విజయవంతం..!

-మద్దతు పలికిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు -ఆందోళనకారుల అరెస్టు, స్టేషన్‌కు తరలింపు



ఆందోళకారులను బలవంతంగా అరెస్టుచేసి తరలిస్తున్న పోలీసులు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అంగన్‌వాడీలు మంగళవారం చేపట్టిన జైల్‌భరో కార్యక్రమం ఉరవకొండలో విజయవంతమైంది. వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల పరిష్కారానికై అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె మంగళవారం 28వ రోజు కొనసాగింది. అందులో భాగంగా పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రహదారిపై అంగన్‌వాడీలు మద్దతునిచ్చిన సీపీఎం, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో సిబ్బందితోపాటు అక్కడికి చేరుకున్న యుపీఎస్ సీఐ తిమ్మయ్య ఆందోళన విరమించాలని ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సూచించగా అందుకు ఆందోళనకారులు ససేమిరా అన్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారులను బలవంతంగా అరెస్టుచేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈక్రమంలోనే పోలీసులు, ఆందోళనకారులకు మధ్య పెనుగులాట చోటు చేసుకుంది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ దాదాపు నెలరోజులుగా తాము సమ్మె చేస్తుంటే సమస్యలను పరిష్కరించకుండా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె విరమించేది లేదని వివిధ రూపాల్లో నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి, శీనప్ప, సిద్దప్ప, కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, అబ్బాస్, ఇంద్రావతి ఓబులేసు, రేగటి చెన్నప్ప, సుధాకర్ పాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారం భుజించాలి

-పీఎంఎంఎస్ఎ కార్యక్రమంలో డాక్టర్ పి.వి.అనికేత్

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటరమణ

గర్భవతులు నిత్యం పోషక విలువలతో కూడిన ఆహారం భుజించడం ద్వారా కడుపులోని బిడ్డతోపాటు తల్లి ఆరోగ్యంగా ఉంటారని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పి.వి.అనికేత్ సూచించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీలో మంగళవారం ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమం నిర్వహించి గర్భవతులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ పి.వి.అనికేత్ మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి కాన్పు అయ్యేంతవరకు ప్రతి గర్భవతి అన్ని పరీక్షలు సకాలంలో చేయించుకోవాలని, రక్తహీనత రాకుండా ఐరన్ టాబ్లెట్లు, బిడ్డ ఆరోగ్యవంతంగా పెరగడం కోసం కాల్షియం టాబ్లెట్లు తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఆసుపత్రుల్లో కాన్పులు సురక్షితమని ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ, హెల్త్ సూపర్‌వైజర్లు చౌడప్ప, నాగరత్న, స్టాఫ్ నర్స్ ఫర్హానా, ల్యాబ్ టెక్నీషియన్ భవాని, ఎంఎల్‌హెచ్‌పీలు పవన్, కళ్యాణ్, చందన, దివ్యభారతి, ప్రియాంక, ఫార్మసిస్టు హరిత, ఏఎన్ఎం నీలావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటో నెట్‌లో ఉంది

# కుట్రపన్ని పాల్తూరు పోలీసులపై దుష్ప్రచారం చేస్తున్నారు..!

-వాస్తవాలు తెలుసుకోకుండా లోకేష్ స్పందించడం అవివేకం



మాట్లాడుతున్న వైసీపీ సీనియర్ నేత, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి తదితరులు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

విడపనకల్లు మండలం పాల్తూరు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఘటనలో వాస్తవాలు తెలుసుకోకుండా ఇటు తెలుగుదేశం పార్టీ అటు వారి అనుకూల మీడియా పోలీసుల ఆత్మస్థైర్యం దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేస్తున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. పట్టణంలోని స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి ఎంపీపీ యం.నరసింహులు, కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బి.తేజోనాథ్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏ.సి.ఎర్రిస్వామి, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, మండల అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మెన్ వెంకటేష్‌తో కలిసి మాట్లాడారు. త్వరలోనే సాధారణ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో టీడీపీ నాయకుల కనుసన్నల్లో వారి అనుకూల మీడియా అసత్య వార్తలను ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. పాల్తూరు ఘటనపై జరుగుతున్న ప్రచారం పోలీసుల ఆత్మస్థైరాన్ని దెబ్బతీయడానికి జరుగుతున్న కుట్రలో భాగమేనన్నారు. చీకలగుర్కి గ్రామంలో వైఎస్సార్ సీపీ జండాకు నిప్పు పెట్టి కాల్చివేసిన ఘటనపై పాల్తూరు పోలీస్ స్టేషన్‌లో నిందితుడైన టీడీపీ కార్యకర్త చంద్రమోహన్‌ను విచారిస్తున్న తరుణంలో అతను మద్యం మత్తులో తనంతటతానే బట్టలు విప్పి తిరిగాడన్నారు. ఈ దృశ్యాలు సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డు అయ్యాయన్నారు. అక్కడేవున్న పోలీస్ కానిస్టేబుల్‌పై రాయితో కూడా అతను దాడి చేశాడన్నారు. దీనిపై టీడీపీ అనుకూల మీడియా కట్టుకథలు ప్రసారం చేశాయని వాపోయారు.

**జీబీసీకు హంద్రీనీవా నీటి మళ్లింపులోనూ రాజకీయం:**

జీబీసీకు హంద్రీనీవా నుండి నీటి మళ్లింపు విషయంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రాజకీయం చేసి లబ్ధిపొందాలని చూశారని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఈ సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు వ్యాసాపురం ఉలిగప్ప, వడ్డే ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో అంగన్‌వాడీల నిరసన

-అదుపులోకి తీసుకున్న పోలీసులు




అంగన్‌వాడీలను స్టేషన్‌కు తరలించిన దృశ్యం

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త

తమ న్యాయసమ్మతమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడివర్కర్స్, హెల్పర్లు చేపట్టిన ఆందోళన కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ప్రభుత్వం ఎస్మా ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం అంగన్‌వాడీలు వామపక్షాలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించాయి. అనంతరం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీలు గత 29 రోజులుగా ఉద్యమిస్తున్నా ప్రభుత్వంలో చలనంలేదని విమర్శించారు. జాతీయరహదారిపై ట్రాఫిక్ స్తంభించడంతో ఎస్ఐ నబీరసూల్ నాయకులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. అయితే జైల్‌బరో కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలను పెద్దసంఖ్యలో పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నిర్మల, రామకృష్ణ, రమేష్, మల్లేష్, సిపిఐ నాయకులు రామదాసు, రాజా, రమేష్, మాబు, అంగన్‌వాడి నాయకులు కళ్యాణి, శోభారాణి, గంగా, పార్వతి, జయలక్ష్మి, బావమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం కొరకు కార్మికుల దీక్షలు



రైల్వే కార్మికులు దీక్షలు చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త

రైల్వే కార్మికులకు నూతన పెన్షన్ విధానం రద్దు పరిచి పాత పెన్షన్ పద్ధతిని అమలుచేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కారి ్మకులు రిలేదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన పెన్షన్ విధానం ద్వారా నామమాత్ర పెన్షన్ వస్తుందని దీంతో కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో డీజిల్‌షెడ్, ఓపెన్‌లైన్ బ్రాంచ్‌తో పాటు అనుబంధసంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# గేట్స్ కళాశాలలో 23 మంది ఉద్యోగాలకు ఎంపిక

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త




ఉద్యోగాలకు విద్యార్థులు ఎంపికైన దృశ్యం

పట్టణంలోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన జాబ్‌మేళాలో 23 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. అసెంచర్ కంపెనీ ఆధ్వర్యంలో ప్లేస్‌మెంట్ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులను 4.50 లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారిని కళాశాల చైర్మన్ రఘునాథరెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ వాణి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శాంతి, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీనర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇంతియాజ్, తదితరులు అభినందించారు.

# 120 వాహనాల్లో తరలిన వైకాపా శ్రేణులు



వాహన ర్యాలీ ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 9 ప్రభాతవార్త

నియోజకవర్గ కేంద్రమైన గుంతకల్లులో మంగళవారం జరిగిన సామాజిక సాధికారత బస్సు యాత్రకు గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి 120కిపైగా వాహనాల్లో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. గాంధీచౌక్ వద్ద పార్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సర్ వన్నూర్‌బీ, వైస్‌చైర్మన్ వరలక్ష్మి, పద్మలత, ఎంపిపి విశాలాక్షి, పార్టీ పట్టణ, గ్రామీణ కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డిలు వాహనాల ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. జై జగన్ అంటూ నినాదాలు చేసుకుంటూ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, సచివాలయాల కన్వీనర్లు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన అధికారులు



పంటలను పరిశీలిస్తున్న అధికారుల దృశ్యం

కంబదూరు,జనవరి 9,ప్రభాతవార్త

కంబదూరు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎరుకుల తిమ్మప్ప అనే రైతు పొలం నందు ఉన్న దానిమ్మ పంటను జిల్లా ఉద్యాన అధికారి రఘునాథరెడ్డి మంగళవారం పరిశీలించారు.దానిమ్మ ప్ట దిగుబడి పట్ల యాజమాన్య పద్ధతుల పట్ల రైతులకు అవగాహన కల్పించారు.దానిమ్మ పంట దిగుబడిని సాదించే క్రమంలో పంట స్థాయిని బట్టి ఏ రకమైన ఎరువులు,మందులు వాడాలి,ఎంత మోతాదులో డ్రిప్ ఇరిగేషన్ ద్వారా వదలాలి తదితర అంశాల పట్ల ఆయన క్షుణ్ణంగా విశదీకరించారు.రబీ సీజన్‌లో పంట పెట్టిన వివిధ రకాల పంటల పేర్లను ఈ క్రాప్‌లో తప్పని సరిగా నమోదు చేయించుకోవాలన్నారు.ఈ క్రాప్‌లో పంట వివరాలను నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు నస్టపరిహారం అభించే అవకాశాలున్నాయని ఆయన సూచించారు. అదేవిధంగా సెర్ఫ్ కలెక్షన్ కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు.ఉద్యాన సహాయ సంచాలకులు నరసింహారావు,ఉద్యాన అధికారి గౌసియాబి,అగ్రికల్చర్ అసిస్టెంట్ మోనా,హార్టికల్చర్ అసిస్టెంట్ స్నేహ తదితర సిబ్బంది ఆయన వెంట ఉన్నారు.

# దోచుకుని దాచుకోవడమే వైసీపీ నాయకుల లక్ష్యం

- మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యాఖ్యలపై మండిపడ్డ సవిత



మాట్లాడుతున్న సవిత

పెనుకొండ, జనవరి 9 ప్రభాతవార్త

దోచుకుని దాచుకోవడమే వైసీపీ నాయకుల లక్ష్యం అని అందుకు ఏ నియోజకవర్గంకైనా వెళ్లుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. మంగళవారం సత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న పెనుకొండలో మంత్రి ఉషాశ్రీ చరణ్ వ్యాఖ్యలు వివాదాస్పదంగా ఉన్నాయని మండి పడ్డారు. మంత్రి ఉషాశ్రీచరణ్ అభివృద్ధి చేసి ఉంటే కళ్యాణదుర్గం నుంచి పోటీ చేయవచ్చు కదా అని ప్రశ్నించారు. కళ్యాణదుర్గంలో ఏ వైసీపీ కార్యకర్తను అడిగినా ఉ షాశ్రీ చరణ్ యొక్క అవినీతి క థలు చెబుతారని, అక్కడ డిపాజిట్లు రావని తెలిసే పెనుకొండకు వచ్చి స్థానికుల మధ్య చిచ్చు పెట్టాలని వివాదాస్పదం చేస్తోందన్నారు. వైసీపీ కార్యకర్తలు, ప్రజలు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నారాయణ మీ వైసీపీ నాయకులను కార్యకర్తలను ఏ విధంగా ఇబ్బంది పెట్టారో ఒకసారి తెలుసుకో ఉషాశ్రీచరణ్ అని ధ్వజమెత్తారు. స్వాగతం రోజే మీ శాఖకు సంబంధించిన అంగన్‌వాడీల ను ంచి నిరసన వ్యక్తం చేశారన్నారు. కనీసం వాళ్ల నుంచి వినతిపత్రం తీసుకోకుండా పోలీసులతో దౌర్జన్యంగా పక్కకి నెట్టించడం సబబేనా అన్నారు. కళ్యాణదుర్గంలో తన మాట వినకపోతే సొంత కార్యకర్తలు, నాయకులు మీద ఎస్సీ, ఎస్టీ కేసులు, జింక మాంసం, అక్రమ మద్యం కేసులు బనాయించడం నీ నైజం అన్నారు. కళ్యాణదుర్గంలో గెలుపు అసాధ్యమని పెనుకొండకు మకాం మార్చారని వచ్చే ఎన్నికల్లో ఇంటికి పంపించడానికి పెనుకొండ నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరి జోలికి పోరు, మా కార్యకర్తలు, నాయకులు మీదికి వస్తే ఉపేక్షించేది లేదని ఆమె హెచ్చరించారు. కళ్యానదుర్గం ఆటలు పెనుకొండలో సాగవన్నారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు డివి ఆంజినేయులు, రొద్దం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆంజినేయులు, గుట్టూరు మాజీ సర్పంచు సూర్యనారాయణ, కురుబ వాండ్లపల్లి మాజీ సర్పంచు సోము, మాజీ వైస్ సర్పంచు సుబ్రహ్మణ్యం, మాగే చెరువు సర్పంచు నరసింహులు, త్రివేంద్రనాయుడు బాబుల్‌రెడ్డి, ఐ టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మంజునాథ్, వాసుదేవరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెకు మాజీ ఎమ్మెల్యే ఉన్నం మద్దతు



మద్దతు తెలుపుతున్న మాజి ఎమ్మెల్యే ఉన్నం

కంబదూరు,జనవరి 9,ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా 29 రోజుల నుంచి అంగన్వాడీ ఉద్యోగులు తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు.ఇందులో భాగంగా కంబదూరు మండల కేంద్రంలో అంగవ్వాడీ ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు టిడిపి మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి నాయకులతో కలసి మంగళవారం మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగులపై ఎస్మా ప్రయోగించడం సరైన పద్ధతి కాదన్నారు.ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ లీడ్ క్యాబ్ డైరెక్టర్ ఆవుల తిప్పేస్వామి,మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ వైస్ ఎంపిపి తలిరి ఎర్రిస్వామి,మాజీ కౌన్సిలర్ జి.పి.నారాయణ,గాజుల మారుతి,రామన్న, యల్లప్ప, రాజు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 21న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

చెన్నేకొత్తపల్లి, జనవరి 9 ప్రభాతవార్త



మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లిలో అందరివాడు ఉత్సవ సొసైటీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 10 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ ఈ నెల 21న ఆదివారం విగ్రహావిష్కరణ, జరుగుతుందని చెన్నేకొత్తపల్లి అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, అలాగే రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాప్తాడు నియోజకవర్గ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలు హాజరు కానున్నారని వారు తెలిపారు. భారతదేశానికి రాజ్యాంగాన్ని ఉచ్చిన ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా మండల స్థాయి ప్రజా ప్రతినిధులు అలాగే ప్రభుత్వ అధికారులు, అన్ని కుల సంఘాలు, ప్రజా సంఘాలు, అంబేద్కర్ అభిమానులు, మేధావులు, సామాజిక సంస్కర్తలందరు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయంతము చేయానలి అందరివాడు ఉత్సవ సొసైటీ సభ్యులు కోరారు.

# రైతులకు లబ్ధి చేకూరేలా కందికొనుగోళ్ళకు చర్యలు తీసుకోండి

- సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా జిల్లాలోకందులు సాగు చేసి రైతుల నుండి మద్దతుధరతో రైతులకు లబ్ధిచేకూరేలా కందులు కొనుగోళ్ళు చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్‌కార్యాలయం నందు జిల్లా వ్యవసాయ సలహామండిల ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ అశ్వర్థనాయక్, డిఎస్‌ఒవంశీకృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, మార్కెటింగ్ ఎడి మూర్తి, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్‌గీతా, సిపిఓ విజయ్‌కుమార్, ఎడిఎలు తదితరులతో కలసి కందుల కొనుగోళ్ళపై జిల్లా స్థాయి సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాసంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పండించిన పంటపై దళారుల ప్రమేయం లేకుండా కనీస మద్దతు ధర పొందే విధంగా అధికారులు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశ్యం మేరకు కందులు కొనుగోలు చేసే ప్రక్రియకు సంబంధించి రైతుభరోసా కేంద్రంలో స్వచ్ఛంధంగా రైతులు సమ్మతి తెలిపే విధంగా ప్రభుత్వ నిబంధనలపై పూర్తీ అవగాహన కల్పించాలని, బహిరంగ మార్కెట్ ధరల దృష్ట్యా రైతులకు మరింత లబ్ధి చేకూరేలా జిల్లా కమిటీ ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఇందుకు ప్రభుత్వ సమకూరుస్తున్న అవసరమైన సదుపాయాలు,కరపత్రాలు, ఫ్లెక్సీ బ్యానర్లు,గోడపత్రికల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి రైతులను చైతన్యవంతులనుచేయాలని, అలాగే జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసి ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. కంది రైతులకు ప్రభుత్వమే గోనె సంచులు, కళ్ళంలో పట్టు కూలీ, లోడింగ్ కూలీ అలాగే కల్లం నుండి అయ్యే రవాణ ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందన్న విషయాన్ని రైతులు గుర్తించాలన్నారు.

# ప్రభుత్వం మొండి వైఖరిని మార్చుకోవాలి



వాసుదేవరావు మృతిపట్ల సంతాపం వ్యక్తం చేస్తున్న సమగ్రశిక్ష ఉద్యోగులు

పుట్టపర్తిరూరల్, జనవరి 09, ప్రభాతవార్త

సమగ్రశిక్ష ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 21వ రోజుకు చేరుకున్న ఎటువంటి స్పందన లేదని, తమ న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని జెఏసి నాయకులతో కలసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మంగళవారం ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన ఆందోళనలో జెఏసి నాయకులు మాట్లాడుతూ, డిసెంబర్ 20 తేదిన సమ్మెలోకి వచ్చిన సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఈ రోజు ఒకరి ప్రాణాన్ని బలి తీసుకుందని, ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే అన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్‌జద్దు వాసుదేవరావు (34) సమ్మెలో పాల్గొని 9 రోజుల క్రింద ఒత్తిడికి గురై మంగళవారం అమరుడయ్యాడన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమన్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఇఎస్ వెంకటేష్, జెఏసి జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, గోరంట్ల,నల్లచెరువు ఉపాధ్యాయ సంఘం జెఏసి నాయకులు సుధాకర్ రెడ్డి, చాంద్‌బాషా, దామోదర్ రెడ్డి, లక్ష్మిపతి రెడ్డి, మ్మెలోపాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలోజెఏసి నాయకులు నాగరాజు, రవి, ఓబులేసు, హరిప్రసాద్, స్రవంతి, ఈశ్వరీ, ఆనంద్, రాజశేఖర్, కృష్ణమూర్తి, కిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తాం : డిఇఓ మీనాక్షి

కొత్తచెరువు, జనవరి 09, ప్రభాతవార్త



డిఇఓతో చర్చిస్తున్న సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు,జెఏసి నాయకులు

సమగ్రశిక్ష ఔట్ సోరి ్సంగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రత కోసం నిరవధిక సమ్మె చేస్తుం డడంతో వారు వెంటనే సమ్మె విరమించి తమ విధుల్లో చేరాలని డిఇఒ మీనాక్షి మగళవారం సోకాజ్ నోటీలు జారీ చేశారు. ఈ నెల 14వ తేదిలోపు తిరిగి విధుల్లో చేరాలని లేకుంటే శాఖపరమైనచర్యలు తప్పవని ఆమె తెలియజేశారు. ఈ మేరకు డిఇఓను సమగ్రశిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుమరియు జెఏసి నాయకులు కలసి తమ నేతలు ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నందున తమకు ఇంకా సమయంలో ఇవ్వాలని కోరారు. చర్చలు సఫలమైతే తాము తిరిగి విధుల్లో చేరుతామని, ఒక వేల విఫలమైతే సమ్మెను కొనసాగిస్తామని జెఏసి సభ్యులు రామిరెడ్డి తెలియజేశారు. దీనిపై డిఇఓ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి రాతపూర్వక ఉత్తర్వులు అందలేదని, కేవలం మౌఖిక ఆదేశాల మేరకు విధుల్లోకి చేరి 5 సంవత్సరాలు పూర్తయిన ఉద్యోగులకు జీతాలు పెంచేందుకు హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. వెంటనే విధుల్లోకి చేరాలని లేకుండా ఉద్యోగాల నుండి తొలగించడం జరుగుతుందని తేల్చిచెప్పారు.

# జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం

- మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి



బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహిస్తున్న దృశ్యం

కుందుర్పి, జనవరి 9 ప్రభాతవార్త

కుందుర్పి మండల పరిధిలోని బెస్తరపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో భాగంగా మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, చౌళం మల్లికార్జున, ఉన్నం మారుతి చౌదరి వరలక్ష్మి చీరలు పంపినీ చేస్తూ టీడీపీ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఉన్నం వరలక్ష్మి ప్రతి ఇంటికి తిరుగుతూ (మహాశక్తి) సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. అనంతరం తెలుగుదేశంపార్టీ అధికారంలో ఉన్ప్పుడు రైతులకు సబ్సిడితో డ్రిప్పులు, స్ప్రింక్లర్లు అందించి రైతులకు అండగా ఉండడమే కాకుండా ఇతర ప్రాంతాలకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే స్థాయికి తీసుకువచ్చారని, నేడు ఈ అసమర్థ జగన్ ప్రభుత్వంలో వాటి ఊసే లేకుండా పోయిందని ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మల్లికార్జున, మాజీ సర్పంచు రాఘవేంద్రబాబు, ఎంపిటిసి జయమ్మ, చలపతి, ఎర్ర చలపతి, గురుప్రసాద్, మహిళలు, ప్రజలు వేలాదిగా పాల్గొన్నారు.

05ATP09_05ATP09.qxd 09-01-2024 PM 11:41 Page 1



## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జీవానందరెడ్డి



వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 9 ప్రభాతవార్త బ్యూరో

గుంతకల్ నియోజకవర్గ టీడీపీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి మంగళవారం వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. సమాజంలో అన్ని వర్గాల అభ్యున్నతికి, ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లేందుకు వార్త దినపత్రిక ఎంతో కృషి చేస్తుందని, ఇందులో భాగంగా పాత్రికేయుల కృషి అభినందనీయమని, రాబోయే రోజుల్లో వార్త ఇంకా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు ఈ సందర్భంగా జీవానందరెడ్డి అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రాన్ గార్మెంట్స్ పరిశ్రమ అధినేత్రి పెరుమాళ్ల మమతారెడ్డి, వార్త దినపత్రిక అనంతపురం యూనిట్ మేనేజర్ మధు సూధన్, బ్యూరో ఇన్‌చార్జ్ భోగేశ్వర్‌రెడ్డి, యాడ్స్ ఇన్‌చార్జ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం రూ.22.71 లక్షలు
### - 106 రోజులకు ఆలయానికి సమకూరిన వైనం



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి హుండీల ద్వారా 22,71,551 రూపాయలు ఆదాయం సమకూరింది. భక్తులు 106 రోజులు స్వామివారికి 6 హుండీల ద్వారా సమర్పించిన కానుకలను మంగళవారం ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ డివిజినల్ ఇన్‌స్పెక్టర్ కె.రాణి పర్యవేక్షణలో లెక్కించారు. హుండీల ద్వారా నగదుతోపాటు 2.205 మిల్లీ గ్రాముల బంగారం, 20.650 గ్రాముల వెండిను స్వామివారికి సమర్పించాలన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో హనుమాన్ సేవా సమితి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎస్‌వైఎఫ్ నియోజకవర్గ కన్వీనర్‌గా చిరంజీవి
### - త్వరలోనే పూర్తిస్థాయి కమిటీను ఏర్పాటు చేస్తామన్న రాష్ట్ర అధ్యక్షుడు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త



చిరంజీవి

రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) ఉరవకొండ నియోజకవర్గ కన్వీనర్‌గా చిరంజీవిను నియమించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. త్వరలోనే పూర్తిస్థాయి కమిటీను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వ హిస్తూ విద్యార్థి, యువజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు.

## 11 నుండి కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన సదస్సు

అమరాపురం,జనవరి 9,ప్రభాతవార్త



ఎంపిడిఓ మునిస్వామి

మండలంలో వికశిత్ భారత్ సంకల్ప యాత్ర మరియు గ్రామ స్వరాజ్ అభియాన్‌తో పాటు ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి అవగాహన కల్పించు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వాల అదేశాల మేరకు ఈ నెల 11 నుండి ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు.అర్హత కలిగి ఉండి,లబ్ధిపోందని వారి వివరాలను నమోదు చేసుకోవడంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పోందిన వ్యక్తులతో వారి యేక్క అనుభవాలను తెలుసుకోవడం కోసం ముఖా ముఖి చర్చల కార్యక్రమాన్ని ఈ నెల 11 నుండి 14వ తేది వరకు కార్యక్రమాలు నిర్వహించబడునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి,జడ్పిటిసి,వైస్ ఎంపిపిలు,సర్పంచ్‌లు,వివిధ ప్రజాప్రతినిధులు,వార్డు మెంబర్లు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.వికాసన భారత్ సంకల్ప యాత్రను అమరాపురం మండలంలో 11వ తేదిన బనగానపల్లి,ఆలదపల్లి,12వ తేదిన కే.శివరం,హేమావతి,నిద్రగట్ట,13వ తేదిన మద్దనకుంట,అమరాపురం, తమ్మడేపల్లి,14వ తేదిన వలస,వి.ఆగ్రహారం, పలుకూరు గ్రామాలలోని సచివాలయంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు.ఈ కార్యక్రమానికి సంబంధిత గ్రామ ప్రజలు హాజరై విజయవతం చేయాలని కోరారు.

## ఆమిద్యాలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం
### - రోగులకు పరీక్షలుచేసి వైద్యం అందించిన వైద్యులు

ఉరవకొండ, జనవరి 9 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరిగింది. రాకెట్ల పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 355 మంది రోగులకు వారితోపాటు గైనకాలజిస్టు డాక్టర్ శైలజ, ఈఎన్‌టీ వైద్యులు డాక్టర్ అర్జున్ మహిళలు, చెవి, ముక్కు, గొంతు సంబంధ రోగాలతో బాధపడుతున్న రోగులను పరీక్షించి వైద్యం అందించారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీరాములు, ఈఓఆర్‌డీ చంద్రమౌళి, సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.యం.డి.షఫీ, పంచాయతీ కార్యదర్శి కె.మహబూబ్‌బాషా, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, సీఓ భగవాన్‌దాస్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి టోర్నమెంట్

అమరాపురం,జనవరి 9,ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం నుండి ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి టోర్నమెంట్ అమరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జిల్లా కలెక్టరన అదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మునిస్వామి తెలిపారు.కావున మండలంలోని జడ్పిటిసి,ఎంపిపి,వైస్ ఎంపిపిలు,కో అప్షన్ మెంబర్లు,సర్పంచ్‌లు,కార్పోరేషన్ డైరెక్టర్లు,వార్డు మెంబర్లు,మండల స్థాయి అధికారులు,సచివాలయ సిబ్బంది,ఇతర ప్రజాప్రతినిదులు,వాలంటీర్లు తప్పక హాజరు కావాలని కోరారు.అదేవిధంగా ఈ టోర్నమెంట్ సందర్భంగా అమరాపురం హేమావతి పిసిహెచ్‌సి పరిధిలోని డాక్టర్లు సిబ్బంది క్రీడా మైదానంలో అందుబాటులో ఉండాలని ఆయన కోరారు.

## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే వైకాపా ధ్యేయం
### - యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి



వృద్ధులతో మాట్లాడుతున్న సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే వైకాపా ధ్యేయమని యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చిన్నపొలమడ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఫించన్లు ప్రతి నెలా సక్రమంగా అందుతున్నాయా అంటూ వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఆయన ముందుకు సాగారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వడ్డె ఓబన్న జయంతికి తరలిరండి

అమడగూరు, జనవరి 9 ప్రభాతవార్త



వడ్డె ఓబన్న

మండల కేంద్రంలోని వడ్డెర్ల సంఘం కార్యాలయంలో ఈ నెల 11వతేదీ గురువారం నిర్వహి ంచనున్న స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న 217 జయంతి వేడుకలకు మండల వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా తరలిరావాలని వడ్డెర సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారితో పోరాడి ప్రాణాలు త్యాగం చేసిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి వేడుకలకు ప్రతి ఒక్కరూ తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు.

## 6 మంది రౌడీషీటర్ల బైండోవర్

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

యల్లనూరు మండల వ్యాప్తంగా 6 మంది రౌడీషీటర్లను మంగళవారం బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ ధరణిబాబు తెలిపారు. రానున్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని ఆయా గ్రామాల్లోని రౌడీషీటర్లను తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సుమతి వద్ద బైండోవర్ చేయించినట్లు ఎస్ఐ తెలిపారు.

## 15వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



నిరసన తెలుపుతున్న కార్మికులు

పుట్టపర్తిరూరల్, జనవరి 09, ప్రభాతవార్త

మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 15వ రోజుకు చేరింది. మంగళవారం మున్సిపల్ కార్యాలయం ముందు దీక్షలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్‌నాయకులు మాట్లాడుతూ, తాముచేపట్టిన సమ్మె 15వ రోజుకు చేరుకున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం అన్యాయమని, తాము ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలనే నెరవేర్చాలని కోరుతున్నామన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని, డిమాండ్ చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే తమ సమ్మె కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగార్జున, రామయ్య, పెద్దన్న, గోవిందు, పోతులయ్య, నరసింహులు, సరోజమ్మ,మారక్క, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై ఎస్మా రద్దు చేయాలి



పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన తెలుపుతన్న ప్రజాసంఘాలనాయకులు

పుట్టపర్తిరూరల్, జనవరి 09, ప్రభాతవార్త

అంగన్‌వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని కోరుతుపలు ప్రజా సంఘాల నాయకులు చేపట్టిన జైల్ భరో కార్యక్రమం విజయవంతం అయ్యింది. మంగళవారం ఆర్‌డిఓకార్యాలయం నుండి ర్యాలీగా గణేష్ సర్కిల్, గోకులం, మీదుగా పట్టణ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూనిరసన తెలపడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియుజిల్లా ప్రధానా కార్యదర్శి ఇ.ఎస్.వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్‌లు మాట్లాడూత, అంగన్‌వాడీ, సర్వశిక్ష అభియాన్, ముఇన్సపల్ కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు సమ్మెలోకి దిగారని, ప్రభుత్వం ఈ ఆందోళనలను నిరంకుశంగా నియంతృత్వంగా అణచివేయడానికి పూనుకుందన్నారు. తెలంగాణ కంటే వెయ్యిరూపాయలు అదనంగా జీతాలు ఇస్తానని చెప్పినముఖ్యమంత్రి జగన్,ఇలా నియంతృత్వంగా వ్యవహరించడం తగదన్నారు. కనీస వేతనం ఇవ్వాలని, గ్రాడ్యుటీ కేటాయించాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినా ప్రభుత్వం అమలుచేయకుండా దుర్మార్గంగా ఏస్మానుప్రయోగించడం సరైందికాదని, అంగ్‌వాడీలు కూడా కార్మికుల క్రిందికే వస్తారని, అలాంటివారిపైఎస్మా ఎలా ప్రయోగిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్న, బడాఉబ్బిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.పెద్దన్న, శ్రామిక మహి జిల్లా కన్వీనర్ దిల్షాద్ బీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగార్జున, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, అంగన్‌వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రీదేవి, కోశాధికారి సి.ఎస్.శ్రీదేవి, ప్రాజెక్టు నాయకులు బాబమ్మ, జయమ్మ,ల క్ష్మీదేవి, రమణమ్మ,జ్యోతి తదితరు పాల్గొన్నారు.

## గర్భవతులకు వైద్యపరీక్షలు




గర్భవతులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం లో వైద్యాధికారి డాక్టర్ కీర్తన, డాక్టర్ సాయినాగశ్రీలు మంగళవారం గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పిహెచ్‌సిలో ప్రధానమంత్రి మాతృత్వ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా హాజరైన 46 మంది గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భవతులు తీసుకోవాల్సి న పౌష్టికాహారం, జాగ్రత్తలు, సూచనలు తదితర విషయాలను వివరించారు. అదేవిధంగా వ్యక్తిగత పరిశుభ్రత, తల్లిపాల ప్రాముఖ్యత, రక్తహీనత వల్ల కలిగే నష్టాలు, ప్రభుతాసుపత్రిలో జరిగే ప్రసవాల యొక్క ప్రాముఖ్యత గురించి తెలియచేశారు.

రక్తహీనత కలిగిన గర భవతులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రసుత్తం జరుగుతున్న ఎల్‌సిడిసి సర్వేలో భాగంగా డిపిఎంఓ రామచంద్ర కుష్టువ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి తెలియచేశారు. కార ్యక్రమానికి హాజరైన గర్భవతులకు బొప్పేపల్లి సర్పంచు దేవన సుబ్బారెడ్డి సొంత ఖర్చుతో భోజన వసతిని కల్పించారు. ఈ కార ్యక్రమంలో సిహెచ్‌ఓ లక్ష్మీనారాయణమ్మ, సూపర్‌వైజర్లు రాము, విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ హరికృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశాకార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌సి వర్గీకరణ కోసం ఛలో విజయవాడ



కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఆర్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్‌సి వర్గీకరణ కోసం ఛలో విజయవాడ కరపత్రాలను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2019 ఎన్నికల సందర్భంగా తిరుపతిలో జరిగిన బహిరంగసభలో ప్రధానమంత్రి నరేంద్రమోడి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎస్‌సి వర్గీకరణ తీసుకొస్తామని హామి ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకోలేపోయారన్నారు.

నారా చంద్రబాబునాయుడు కూడా గతంలో హిందూపురం పాదయాత్రలో మాదిగ డప్పు కొట్టి అధికారంలోకి వస్తే నేను పెద్దమాదిగను అవుతానని మాట ఇవ్వడం జరిగిందని కానీ ఇద్దరు మాట నిలబెట్టుకోలేకపోయారన్నారు. రానున్న ఎన్నికల్లో మాదిగలంతా కాంగ్రెస్ వైపు వెళ్లాలన్నారు. అందుకే అక్కడ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగల వల్ల ఏర్పడిందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి 125 అడుగుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించి నందుకు సంతోషంగా వుందని 2024 ఎన్నికల్లో ఎవరైతే ఎస్‌సి వర్గీకరణ చేస్తారో వారికే పట్టం కడతామని ఆయన తెలియచేశారు.

## గొడవలు సృష్టిస్తే తాట తీస్తా - డిఎస్‌పి



గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్‌పి వెంకటశివారెడ్డి

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

రానున ్న ఎన్నికలను దృష్టిలో వుంచుకుని గ్రామాల్లో ఎవరైనా గొడవలు సృష్టిస్తే తాట తీస్తానని అనంతపురం రూరల్ డిఎస్‌పి వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని దంతలపల్లి గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రౌడీషీటర్లు, గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో సమస్యలు లేకుండా ప్రశాంతంగా వుండాలన్నారు. గ్రూపు రాజకీయాలు చేయడం, ఫ్యాక్షన్ ప్రోత్స హించడం వంటివి మానుకోవాల న్నారు. అందరూ కలిసి మెలిసి వుండాలన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్ర మిస్తే తమదైనశైలిలో కౌన్సె లింగ్ ఇవ్వడం జరుగుతుందని డిఎస్‌పి హెచ్చరించారు. ఆయన వెంట ఎస్ఐ ధరణిబాబు, సిబ్బంది వున్నారు.

## కడుపునొప్పితాళలేక వృద్ధురాలు ఆత్మహత్య

యాడికి, జనవరి 9 ప్రభాతవార్త



మృతి చెందిన వృద్ధురాలు కుసుంబి

మండలంలోని రాయలచెరువు గ్రామ సమీపంలో చెరువుగుట్ట వద్ద మంగళవారం పెద్దవడుగూరు మండలం క్రిష్టిపాడు గ్రామానికి చెందిన కుసుంబీ (65) అనే వృద్ధురాలు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. క్రిష్టిపాడు గ్రామంలో నివాసం వుంటున్న కుసుంబీ గత ఏడాది నుండి కడుపునొప్పి, ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో ఇంటి నుండి తన అన్న ఇంటికి వెళుతున్నానని చెప్పి రాయలచెరువు గ్రామ సమీపంలోని చెరువుగుట్ట వద్ద తాను ధరించిన చీరతో వేపచెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దకు కుమార్తెలు వున్నారు. కుసుంబి పెద్దకుమారుడు మౌలాలి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

## విందుకు హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి



ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, జనవరి 9 ప్రభాతవార్త

తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామంలో వెలసిన వీరనాగమ్మస్వామి ఆలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమానికి తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. యల్లనూరు మండలం చిలమకూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకులు జనార్ధన్ ఈ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలల్లో గర్భవతులకు అన్నదానం



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న పారిశ్రామికవేత్త రంజిత్‌కుమార్

యాడికి, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు గ్రామాల్లోని వైద్యశాలల్లో మంగళవారం దాతలు యాడికిలో రాయలచెరువు గ్రామానికి చెందిన పారిశ్రా మికవేత్త సివి రమణారెడ్డి, రాయలచెరువు గ్రామంలోని వైద్యశాలలో పారిశ్రామికవేత్త రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదానం నిర్వహించారు. యాడికి, రాయలచెరువు వైద్యశాలల్లో వైద్యాధికారుల ఆధ్వర్యంలో గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. ప్రతి గర్భవతి ప్రభుత్వాసుపత్రిలో కాన్పు కావాలని, తద్వారా ప్రభుత్వ పథకాలు అందుతా యని వైద్యాధికారులు గర్భవతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు శ్రీరామ్, దేవరాజన్, వైద్యసిబ్బంది సుమతి, సరోజమ్మ, షబ్బీర్, సాయిలత, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుపై దాడి

యల్లనూరు, జనవరి 9 ప్రభాతవార్త

మండలంలోని తిరుమలాపురం సర్పంచు రామాంజులరెడ్డిపై తోట వద్ద అదే గ్రామానికి చెందిన రవిచంద్రారెడ్డి ట్రాక్టర్‌తో దాడికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. రామాంజులరెడ్డి తోట దగ్గర వుండడం చూసి రవిచంద్రారెడ్డి ట్రాక్టర్‌తో రామాంజులరెడ్డి తోట పక్కన వెళ్లడంతో ఇలా పోవడానికి దారిలేదని అడ్డు కోవడంతో రామాంజులరెడ్డిని రవిచంద్రారెడ్డి ట్రాక్టర్‌తో ఢీ కొట్టాడు. వెంటనే 100కు కాల్ చేసి సమస్యను వివరించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ధరణిబాబు ఇరువురిని స్టేషన్‌కు పిలిపించి విచారించారు. పాత కక్షల కారణంగా హత్యాయత్నానికి పాల్పడినట్లు సర్పంచు భార్య వార్డు మెంబర్ నిర్మల ఆరోపించారు. నడుము వద్ద ట్రాక్టర్ తగలడంతో బ్రరె ఎముక స్వల్పంగా విరిగినట్లు వైద్యులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం రామాంజులరెడ్డిని అనంతపురంకు తరలించారు.

## ఆలూరుకోనలో విశేషపూజలు



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

తాడిపత్రిరూరల్, జనవరి 9 ప్రభాతవార్త

ధనుర్మాసం పురస్కరించుకుని మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామికి మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడి సాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం హాజరైన భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆలూరు రామచంద్రారెడ్డి, ఆలయ సిబ్బంది ఆదినారాయణరెడ్డి, కాశీం పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి



సీనియర్ నాయకుని ఆరోగ్య పరిస్థితులను తెలుసుకుంటున్న జె.సి దివాకర్‌రెడ్డి

యాడికి, జనవరి 9 ప్రభాతవార్త

మండంలోని యాడికి, రాయలచెరువు, తదితర గ్రామాల్లో మంగళవారం మాజీ ఎంపి జె.సి దివాకర్‌రెడ్డి సుడిగాలి పర్యటన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో తనతో అనుబంధం వున్న సీనియర్ నాయకుల ఇళ్లకు వెళ్లి వారితో ముచ్చటించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత రాజకీయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నాయకులతో పాటు కార్యకర్తలు విభేదాలు పక్కన పెట్టి తమతో కలిసి రావాలని, రాబోయే ఎన్నికల్లో జె.సి అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మంగళవారం నగరూరు గ్రామంలో పర్యటించారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న వేణు ప్రకాష్‌రెడ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమనాయుడు, చవ్వా గోపాల్‌రెడ్డి, నగరూరు నరసింహులు, వెంకటరామిరెడ్డి, త్రినాథ్‌రెడ్డి, నాగమణిరెడ్డి, పుప్పాల దేవేంద్ర, రామునాయక్, జయనాయక్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

